విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 06 నవంబరు 2025 8 పేజీలు

ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈవి చార్జింగ్ స్టేషన్లు

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ రహదారుల్లో విద్యుత్ వాహన వినియోగదారుల సౌకర్యార్థం ఎపిఎస్ పిడిసిల్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతి ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి బుధవారం డైరెక్టర్లు పి. ఆయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె. రామమోహన్ రావులతో కలిసి 9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లతో టెలికాన్ఫ రెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో జాతీయ రహదారి పక్కన వున్న సబ్-స్టేషన్ల

2లో

ప్రయోగాత్మకంగా విద్యుత్ ఉద్యోగుల గృహాలకు ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు

11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగవంతం

ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని రద్దుచేయాలి

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ప్రభుత్వ వసతు గృహాలకు మౌలిక వసతులు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టర్ ఎదుట నిరసన

కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్

విశాలాంధ్ర - చిత్తూరు: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు యాత్ర యాత్రలో భాగంగా బుధవారం చిత్తూరు కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే .శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జి, రాష్ట్ర సహాయ కార్యదర్శి,మస్తాన్ నాగభూషణం,చిత్తూరు జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి అభి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం పైన మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఒకటిన్నర సంవత్సరం ప్రభుత్వ పరిపాలన పూర్తవుతున్నా నేటికీ కేవలం హామీగానే మిగిలిపోయింది తప్ప అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో తూతుమంత్రంగా పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 100 శాతం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను

2లో

కుల, చేతివృత్తిదారులకు..

శాశ్వత ఉపాధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులు స్థిరంగా నిలదొక్కుకునేలా ఆధునిక పరికరాలు అందజేసి వారికి శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ దిశగా పథకాలను రూపకల్పన చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు డా.సి.ఆర్. రాజన్‌తో పాటు పది కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్ లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేషన్ చైర్మన్ లకు నిధులు, విధులతో పాటు గౌరవాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 'ఆదరణ 3.0' పథకం అమలులో భాగంగా ఆయా కుల వృత్తులకు అవసరమైన ఆధునిక పరికరాల వివరాలు, అవసరాలు తెలుసుకు నేందుకు చైర్మన్ లు , డైరెక్టర్ లతో చర్చించామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సిఆర్ రాజన్, రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెదేపా చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తుందని, కుల, చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆదరణ 3.0 పథకం ప్రవేశ పెట్టిందని, అమలులో భాగంగా ఆయా కుల వృత్తులకు అవసరమైన ఆధునిక పరికరాలతో చేతి వృత్తుల వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు.

గరుడ వాహనం..

సర్వపాపప్రాయశ్చిత్తం

తిరుమలలో వైభవంగా కార్తీక పౌర్ణమి గరుడసేవ

2లో

ఈవి చార్జింగ్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి) ప్రాంగణంలో ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువుగా వున్న ప్రాంతాలను గుర్తించాలని ఎస్ఈలను ఆదేశించారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసి వున్న ఈవి చార్జింగ్ స్టేషన్లను పరిశీలించి, అధ్యయనం చేయాలని సూచించారు. సబ్-స్టేషన్లతో పాటు ప్రభుత్వ స్థలాలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాలను కూడా పరిశీలించాలన్నారు. ఈ అంశంపై వారం రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ఒక్కో జిల్లాలో 100 మంది విద్యుత్ ఉద్యోగుల స్వగృహాలకు ప్రయోగాత్మకంగా ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చడం ద్వారా వాటి పనితీరును అధ్యయనం చేయాలని సూచించారు. ఈ-వ్యాలెట్ రీచార్జింగ్ ప్రక్రియ, ఎస్ఎమ్ఎస్ అలర్ట్స్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, వినియోగంపై పూర్తి స్థాయిలో నమ్మకం కలిగిన తర్వాతనే వాటిని వినియోగదారులకు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలో 11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్లను అమర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లను అమర్చే పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ జె. రమణా దేవి, 9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు చంద్ర శేఖర్ రావు, ఇస్మాయిల్ ఆహ్మద్, రాఘవేంద్ర, శేషాద్రి శేఖర్, రమణ, ప్రదీప్ కుమార్, సుధాకర్, సంపత్ కుమార్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిపిపి విధానాన్ని రద్దుచేయాలి

(మొదటి పేజీ తరువాయి) దూరం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వమని పేర్కొ న్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైనటువంటి వసతులు లేక సరైనటువంటి ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. హాస్టల్స్ లో విద్యార్థులకు సరిపడ గదులుగాని బాత్రూములు లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను దూరం చేసే విధంగా వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 77 తీసుకుని వస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వందరోజుల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు ఒకటిన్నర సంవత్సరం పూర్తవుతా ఉన్న జీవో నెంబర్ 77 రద్దు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో విద్యార్థులకు హాస్టల్లో మౌలిక వసతులు లేక మరణి స్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం పట్టించు కోలేదని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి న్యాయం చేయకుండా రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అన్నట్టు విదేశాలు తిరుగుతూ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగారిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన చరిత్ర రాష్ట్రంలో ఉందని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వాన్ని కూలగొట్టేం దుకు విద్యార్థులు అగ్ర భాగాన నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరి ంచారు. అనంతపురంలో ఈనెల 12వ తేదీ ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మనీ ,గోపీనాథ్ ,దాసరి చంద్ర, విజయ్ కుమార్ ,గుర్రప్ప,రమాదేవి ,విజయ గౌరీ, జమీలబి, కోమల, లతా రెడ్డి, రఘు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్,జగన్, అమానుష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వపాపప్రాయశ్చిత్తం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :తిరుమలలో బుధవారం రాత్రి కార్తీకపౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.గరుడ వాహనం సర్వపాప ప్రాయశ్చిత్తంపౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసాను దాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతా యని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.ఈ వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన జీయర్ స్వామి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి నగరపాలిక సంస్థ పరిధిలో మెప్మా సంఘాల బాగోతం

- ఈస్ట్ పోలీస్ స్టేషన్లో మెప్మా అధికారులపై కేసులు

- కంప్లైంట్ లో పొందుపరిచిన వారిని విధుల నుంచి తొలగించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మెప్మా సంఘాల బాగోతం రోజురోజుకు చర్చనీయాంశమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఈ మురళి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లో పనిచేసే రిసోర్స్ పర్సన్స్ సంఘాల్లోని మహిళల పొదుపు, బ్యాంకు రుణాలు స్వాహా చేయడం పరిపాటిగా మారిందని ఇటీవల ఓ కమ్యూనిటీ ఆర్గనైజర్ (సి.ఓ) పదిమంది బినామీ వ్యక్తులతో ఓ మహిళా సంఘాన్ని సృష్టించి వారికి 20 లక్షల బ్యాంకు రుణాన్ని ఇప్పించేందుకు ప్రయత్నిస్తూ బ్యాంకు అధికారులకు దొరికిపోయారు. పై విషయాన్ని మెప్మా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏమాత్రం కూడా వారిపై చర్యలు తీసుకోకపోవడమే మిగిలిన వారికి ఆదర్శంగా మారింది.గతంలో తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు టిఎల్ఎఫ్ లు ఉన్నాయని ఆ నాలుగు టిఎల్ఎఫ్ లో అవినీతి జరిగినట్లుగా అనేక దఫాలుగా వార్తాపత్రికల్లో వచ్చిన విషయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. పై విషయానికి సంబంధించి కార్పొరేషన్ అధికారులు ఆడిట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఆడిట్ కమిటీలో బహిర్గతంగా పత్రికల్లో వారి దగ్గర ఎటువంటి పుస్తకాలు లేవని, ఖర్చుపెట్టిన వాటికి రసీదులు లేవని, అవకతవకలు జరిగాయని ఆ కమిటీ నిర్ధారణలో తేలినప్పటికీ వారిపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే ప్రస్తుతం జరుగుతున్న అవకతవకలకు నిదర్శనం.కొర్లగుంట సమీపంలో నౌహిర (రిసోర్స్ పర్సన్) ఒక కోటి 20 లక్షల రూపాయల స్వాహా చేసినట్లుగా ఈస్ట్ పోలీస్ స్టేషన్లో సంఘ సభ్యులు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. తనతోపాటు కొంతమంది అధికారులు కు కూడా ఇందులో భాగస్వామ్యం ఉన్నట్లుగా ఆ కంప్లైంట్ లో వారి పేర్లు కూడా మెన్షన్ చేయడం జరిగింది. A1) నౌహీరా (రిసోర్స్ పర్సన్) A2) ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ధనుంజయులు, A3) మెప్మా CMM కృష్ణవేణి, A4) మెప్మా CO అమ్మాజీ, A5) Ex - CO ప్రమీల,A6) రెడ్డెమ్మ,A7) వసంత, A8) పాతిమా, A9) లత, A10) ప్రసన్న పై తెలిపిన పదిమందిపై ఎఫ్ ఐ ఆర్ ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు రిజిస్ట్రేషన్ అయినట్లుగా తెలియజేశారు. ఇందులో మెప్మా పరిధిలో పనిచేసే అధికారులు ఎవరు ఉన్నా సరే వారందరినీ సస్పెండ్ చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా విజిలెన్స్ అధికారులతో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పటివరకు కంప్లైంట్ లో ఉన్న మెప్మా ఉద్యోగులను విధులనుండి నుండి తొలగించాలి. విచారణ అనంతరం వారు నిర్దోషులుగా నిరూపించబడితే తిరిగి విధులలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులకు సిపిఐ పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, నగరపాలక కమిషనర్, మెప్మా పీడీ గార్లు స్పందించాలి. స్పందించని ఎడల నష్టపోయిన డ్వాక్రా సంఘాల మహిళలను కూడగట్టుకొని పోరాటానికి రూపకల్పన చేస్తామని పత్రికా ప్రకటన ద్వారా తెలియపరిచారు.

అమ్మవారి సేవలో ఎమ్మెల్యే నాని దంపతులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి బుధవారం దర్శిం చుకున్నారు. ఆలయం వద్ద ఎమ్మెల్యే దంపతులకు ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఇన్స్పె క్టర్లు ప్రసాద్, సుబ్బరాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు, ఆలయ అర్చకు లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ప్రత్యేక సేవలో పాల్గొన్న వారికి వేదపండితులు వేద ఆశీర్వచనంతో దీవించారు. ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతి సూరినేనివారి పల్లె లో వెలసీయున్న శ్రీ గురప్పస్వామి శివాలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాస పూజలలో భాగంగా రెండవ రోజు ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం లో అనేకమంది పాల్గొని నిష్టా భక్తులతో వ్రతాన్ని ఆచరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం లక్ష్మీగణపతి హెూమం ,మృత్యుంజయ హెూమం ,సుదర్శన హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుజ్జి బాబు నాయుడు, ఉభయ దారులు రాజేశ్వరమ్మ, సుబ్రమణ్యం నాయుడు , కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దళితుల స్మశానం ఆక్రమణ

- అంత్యక్రియలకు అవస్థలు

విశాలాంధ్ర - ఓజిలి: మండలంలోని రావిపాడు పంచాయతీ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో దళితుల స్మశానం ఆక్రమణకు గురైనట్లు శివకుమార్ , తిరుపతయ్య మరియు గ్రామస్తులు బుధవారం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మశానంలో మా పెద్దల కాలం నుండి మా దళితవాడలో మృతి చెందిన వారికి అంత్యక్రియలు చేయాలంటే ఉప్పు కాలవ మరియు సప్పట దగ్గరున్న స్మశాన స్థలమును వాడుకునే వారమని వారు తెలియజేశారు, కొందరు మా గ్రామానికి చెందిన వ్యక్తులు స్వార్థంతో మా స్మశానాన్ని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు . అందువలన అంత్యక్రియల కార్యక్రమాలకు నానా అవస్థలు పడుతున్నామని వారు తెలియజేశారు. మా కాలనీలో మృతి చెందిన వ్యక్తులను అంత్యక్రియలు చేయాలంటే మా పొలాల గట్లు మీదనే చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని దళితులు ఆవేదన చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేసి ఉన్నామని వారు తెలియజేశారు. సంబంధిత అధికారులు స్పందించి స్మశానం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, అక్రమణ తొలగించాలని దళితులు మొరపెట్టుకుంటున్నారు.

రాజకీయంగా ఉన్నత స్థానాలను చేరుకోవాలి

విశాలాంధ్ర - తొట్టంబేడు: తొట్టంబేడు సింగిల్ విండో అధ్యక్షులు భీమాల భాస్కర్ రాజకీయంగా ఉన్నత స్థానాలను చేరుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు గాలి మురళినాయుడు ఆకాంక్షించారు. తొట్టంబేడు పంచాయతీలోని భీమాల భాస్కర్ నూతన గహ ప్రవేశ కార్యక్రమానికి గాలి మురళీనాయుడు హాజరై దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాలిమురళినాయుడు మాట్లాడుతూ భీమాల బాస్కర్ రాజక ీయంగా మరన్ని పదవులు అధిరోహించి ప్రజాసేవ కొనసాగించాలన్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలోస్వగ్రామం ఊరందూరు నుంచి నిత్యం ప్రజాసేవలో ఉండేవారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసు కుని ప్రజల్లో మమేకం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ నాయకులు బాలసుబ్రహ్మణ్యం, వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షుడు చందు, సుబ్రహ్మణ్యం, చలపలి, భీమాల సుబ్బయ్య, తొట్టంబేడు మండల బీజేపీ అధ్యక్షులు కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ప్రగతి సూచిక అందించాలి

- ఏంపిడిఓ వెంకటరత్నమ్మ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- మండలంలోని ప్రతి పంచాయతీల సమగ్ర అభివృద్ధి, పనితీరు, ప్రగతిని అంచనా వేయడానికి పంచాయితీలలో ముందస్తు అంచినా ప్రగతి సూచికల నివేదికను అందించాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం పంచాయితీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ 2.0 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలను అభివృద్ధిపరిచే లక్ష్యాలను సాధించడంలో అన్ని పంచాయతీ అభివృద్ధి అధికారులు తమ అధికార పరిధిలోని ఎన్నికైన ప్రతినిధులు, నాయకులు ప్రజల సహకారం మరియు మద్దతు ఇవ్వాలన్నారు.పంచాయతీల సమగ్ర అభివృద్ధి, పనితీరు మరియు ప్రగతిని అంచనా వేయడానికి పంచాయతీ ప్రగతి సూచిక నివేదిక ఉపయోగపడుతుందన్నారు.ప్రతి పంచాయతీ 17 సూచికలు 169 గోల్స్ 243 ఇండికేటర్స్ రీచ్ కావడానికి ప్రపంచ దేశాలు కలిసి పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ను డెవలప్మెంట్ కోసం రూపొందించడం జరిగింది. ఇందులో భాగంగా 9 థీమ్స్ ఏర్పాటు చేసి వీటి ద్వారా పంచాయతీలలో ఉమెన్ ఎంపవర్మెంట్ స్వచ్ఛంద పరిపాలన పరిసరాల పరిశుభ్రత ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఆరోగ్యకరమైనటువంటి పంచాయితీ ఇటువంటివన్నీ కూడా పంచాయతీలో మెరుగుపరుచుకునే విధంగా ఇండికేటర్స్ ను 2015 2030 లోపల ప్రతి పంచాయతీ కూడా అభివృద్ధి చెందినట్లు తీసుకోవలసిన ఇండికేటర్స్ ను వివరించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాజేష్ , ఏ ఎస్ ఓ రమేష్, రిసోర్స్ పర్సన్ చిరంజీవి,పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ డిజిటల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

పంచాయతీలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కు దెబ్బతిన్న గ్రామాలలో వీధులు డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఏర్పడడ ంతో మండ లంలోని పెల్లేటివారి కండ్రిగ పంచాయితీ సర్పంచ్ యనమల కోటమ్మ బుధవారం గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రధాని వీధి వర్షపు నీటితో నిండి పోవడంతో రాకపోకలకు కొనసాగించాలంటే ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ప్రభు త్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తో జలమయమైన వీధులను యంత్రాల ద్వారా రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. గ్రామంలో ఉన్న పరిస్థితులు మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో సర్పంచ్ అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

గురప్ప స్వామి వారి సేవలో సుగుణమ్మ

విశాలాంధ్ర - పాకాల : తిరుపతి మాజీ శాసన సభ్యురాలు, రాష్ట్ర గ్రీనరీ డెవలప్మెంట్ చైర్మన్ సుగుణమ్మ బుధవారం గురప్ప స్వామివారి సేవలో పాల్గొన్నారు.పాకాల మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సూరినేని వారి పల్లె లోని గురప్ప స్వామి శివాలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాస పూజల సందర్భంగా ఆమె ఆలయానికి విచ్చేశారు. గురప్ప స్వామి వారిఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ చైర్మన్ సూరినేని బుజ్జిబాబు నాయుడు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుగుణమ్మ స్వామి వారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాన్ని వెలిగించారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుమలలో రేపు డయల్ యువర్ ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :డయల్ యువర్ ఈవో కార్యక్రమం నవంబర్ 7వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

ఐటీడీపీ కార్యకర్తకు బొజ్జల బృందమ్మ పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం మల్లవరం పంచాయతీ సుబ్బయ్య గుంట గ్రామానికి చెందిన ఐటీడీపీ సోషల్ మీడియా కార్యకర్త కిరణ్ సతీమణి బుధవారం మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గ్రామీణ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గ్రామీణ క్రీడల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపికయ్యారని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య బుధవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి చెస్ మరియు రగ్బీ పోటీలకు బి యన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి వైష్ణవి, 04-11-2025 న మదనపల్లి లో జరిగిన జిల్లాస్థాయి అండర్ 17 చెస్ విభాగంలో విజేతగా నిలిచింది. చెస్ విభాగంలో గెలుపొందిన ఈ బాలిక పార్వతీపురం మన్యం జిల్లా లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది.అదేవిధంగా అండర్ 14 విభాగంలో ఎస్ సుశాంత్ అనే విద్యార్థి 03-11-2025 శ్రీకాళహస్తి నందు జరిగిన జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో విజేతగా నిలిచాడు. ఈ బాలుడు గన్నవరం నందు కృష్ణాజిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యాడు. వీరిద్దరూ ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జాతీయస్థాయికి అర్హత పొందడానికి కఠోర సాధన చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ దర్శకులు ఇలక మస్తానయ్య, యస్ హరిబాబు తెలుగు ఉపాధ్యాయుడు పేర్నిటి సుబ్బారావు, ఇతర ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించడం జరిగింది.

నడి రోడ్డుపై గుంతను పూడ్చండి

- పిచ్చాటూరు సబ్ స్టేషన్ సమీపంలో రోడ్డు పై పిచ్చి మొక్కలతో పాములకు, దోమలకు నిలయమై దర్శనమిస్తున్న గుంత
- నాలుగు ఏళ్లుగా పరిష్కారం కాని సమస్య గా ఉన్న గుంత
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించు కోని సంబంధిత అధికారులు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరు సబ్ స్టేషన్ ప్రక్కన నడి రోడ్డుపై పెద్ద గుంత తవ్వడంతో నాలుగు ఏళ్ళగా కరెంట్ పోల్ మధ్యలోనే పది గ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రయాణికులు,వాహనదారులు,పాదాచారులు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రక్కనే మలుపు రోడ్డు కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొట్టుకుంటున్నాయని, రెండు రోజులకు ముందు బైక్, కారు ఢీకొన్నాయని, ఎక్కువగా ఈ ప్రాంతం లోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అత్యవసరాలు నిమిత్తం రాత్రి సమయంలో వెళ్లాలంటే సబ్ స్టేషన్ ప్రక్కన గల గుంత దగ్గర కనీసం వీధిలైట్లు కూడా లేకపోవడంతో గుంత చుట్టూ పాములు, తేలు, వంటి విసుపూరిత సర్పాలు సంచరిస్తున్నాయని వాహనదారులు, పాదాచారులు చెబుతున్నారు.నాలుగేళ్లు గడుస్తున్న అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదని చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు, స్థానికులు నిప్పు గక్కుతున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షంతో పిచ్చాటూరు కేంద్రం పరిదిలో నీరువాయి - వెంగళత్తూరు వరకు ఎక్కడ చూసినా అడుగడుగున లోతైన గుంతలు ఏర్పడి పూర్తిగా ధ్వంసమవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు,స్కూల్ బస్సులో ప్రయాణించే విద్యార్థులు, పాదాచారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా నీరువాయి, వెంగళత్తూర్, కొత్త శివగిరి, పాత శివగిరి,మంగళగిరి కండ్రిగ, దేవదారు కోడింబేడు ,సిద్ధిరాజుల కండ్రిక గ్రామాలకు ఈ రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తున్నారు. వర్షానికి పెద్ద పెద్ద గుంత ఏర్పడి ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి గాయాలు ఏర్పరచుకుంటున్నారు. గుంతల విషయం తెలియని కొత్తగా గ్రామాలకు వస్తున్న అనేకమంది వాహనదారులు ప్రమాదానికి గురి అయ్యారని స్థానికులు ఆరోపి స్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వ ంలో నైనా గుంతలు,గతుకులు గల ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలని మండలంలోని గ్రామ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

17న చలో ఢిల్లీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్పై జరిగి మటనకు నిరసనగా ఈ నెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్లా రాజా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేందుకు, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరి సిద్ధం కావాలన్నారు. 17న చలో ఢిల్లీకి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి ఈశ్వర్, పాలూరి వెంకటముని, గాదిపాకుల యతేష్, బాలరాజు, మోహన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలులో హెచ్ఎం జ్యోతి వ్యవహరిస్తున్న తీరుపై డివైఈవో విచారణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం రాజగోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలలో వంట మహిళలతో సంబంధిత ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వ్యవహరిస్తున్న తీరుపై పుత్తూరు ఇంచార్జ్ డివైఈవో మహేశ్వరరావు విచారణ చేపట్టారు. మంగళవారం పాఠశాలలో వంట చేయడానికి వచ్చిన వంట మహిళలతో హెచ్ఎం జ్యోతి గొడవకు దిగిన నేపథ్యంలో స్వయాన ఉపాధ్యాయ బృందమే రంగంలోకి దిగి వంట చేసిన వైనంపై పత్రికల్లో బుధవారం వార్తా కథనం ప్రచురితమయ్యాయి.దీంతో జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పుత్తూరు డివైఈవో మహేశ్వరరావు రాజగోపాల్ పురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు.ప్రస్తుతం వంట చేస్తున్న మహిళల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయకపోవడం,మధ్యాహ్నం భోజనం పథకానికి విడుదలైన సొమ్ము డ్రా చేసే పరిస్థితి లేకపోవడం,హెచ్ఎం జ్యోతి వ్యవహార శైలి వంటి పలు ఆరోపణలపై డివైఈవో మహేశ్వరరావు విచారణ చేశారు.దీనికి సంబంధించి వంట చేస్తున్న పోలమ్మ,వజ్రమ్మను విచారించి వ్రాతపూర్వకంగా వారి అభిప్రాయాన్ని స్వీకరించారు.అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కూడా ఇక్కడ గత ఎనిమిది నెలలుగా చోటు చేసుకుంటున్న పరిణామాలను వ్రాతపూర్వకంగా రాసిచ్చారు.పేరెంట్స్ కమి టీని కూడా విచారించి వారి అభిప్రా యం కూడా వ్రాతపూర్వకంగా స్వీకరించారు.ఈ సందర్భంగా పుత్తూరు డిప్యూటీ డిఇఓ మహేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలనేదే ప్రధాన ఉద్దేశం ఉన్నారు.అయితే కొత్తగా వంటకు తీసుకున్న మహిళ పేర్లను అప్పట్లో పని చేసిన ఇంచార్జ్ హెచ్ఎం ఆన్లైన్లో ఎందుకు నమోదు చేయలేదన్నది విచారించాల్సి ఉందన్నారు. దీంతో పాటు రెగ్యులర్ హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి కూడా ఇప్పటివరకు ఆన్లైన్లో పేర్లు నమోదు చేయకపోవడంపై కూడా పరిశీలించాల్సిందన్నారు.అయితే మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా కొత్తగా వంట పనులకు తీసుకున్న మహిళల నియామకను సంబంధించి పేరెంట్స్ కమిటీ ఆమోదం కూడా ఉందన్నారు.అయితే దీనిపై పాఠశాలలో ఉపాధ్యాయులు,వంట మహిళలు,పేరెంట్స్ కమిటీ, హెచ్ఎం జ్యోతి తదితరులు వ్రాతపూర్వకంగా ఇచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి సంబంధించిన నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు.నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటుందన్నారు

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయం రెండవ గేటు వద్ద బుధవారం జనసేన పట్టణాధ్యక్షుడు తోట గణేష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగాఉందన్నారు. ఈ కార్యక్రమంలో బలిజసేన నియోజకవర్గ అధ్యక్షులు కుప్పాల వెంకటేష్(డుమ్ము రాయల్), గరకి సురేష్, జాజాల వెంకటముని, చింత వెంకటరమణయాదవ్, జాజాల వెంకటముని, రమణగారి మురళి, వినోద్,బాబు తదితరులు పాల్గొన్నారు.

శక్తి, నియంత్రణ, కంప్యూటింగ్ ఎలక్ట్రానిక్ వ్యవస్థలపై అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర - చంద్రగిరి: మోహన్ బాబు యూనివర్సిటీ తిరుపతిలో నవంబర్ 5 నుండి 7, 2025 వరకు జరుగుతున్న 7వ అంతర్జాతీయ సదస్సు శక్తి, నియంత్రణ, కంప్యూటింగ్ మరియు ఎలక్ట్రానిక్ వ్యవస్థలు (ఐసిఇసిసిఇఎస్-2024) ప్రారంభమైంది. ఈ సదస్సు ప్రధాన అంశం తరవాత తరానికి కృత్రిమ మేధస్సు పై అవగాహన కలిగించటమని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ నిర్వహించగా, దీనికి స్పార్కునెక్ట, ఎస్ఎఎస్ ఎలెక్ట్రికల్స్ ఎల్ఎల్పి మరియు భవిష్య ఇరిగేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు స్పాన్సర్ చేసాయి. ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో విశిష్ట వక్తలుగా పాల్గొన్న డా. అభిషేక్ కుమార్ ఝా (ఐఐటి తిరుపతి) విద్యుత్ వ్యవస్థల్లో కృత్రిమ మేధస్సు మరియు డేటా విశ్లేషణ సమన్వయంపై ప్రసంగించారు. డా.పి. రాజా (నిట్ ట్రిచీ) పునరుత్పత్తి శక్తి వ్యవస్థలలో తెలివైన నియంత్రణ వ్యూహాల ప్రాముఖ్యతను వివరించారు. మి. జి. మహేశ్ కుమార్, హెడ్-ఆర్ అండ్ డి, ఐవిడబ్లు ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై, పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యం ద్వారా స్థిరమైన ఆవిష్కరణలను వేగవంతం చేయాలనే అంశాన్ని హైలైట్ చేశారు. చరణ్ లక్కరాజు, ఫౌండర్ సిఇఓ, స్టూడెంట్ ట్రైబ్, విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ, శక్తి రంగంలో ఆంత్రప్రెన్యూర్షిప్ మరియు డిజిటల్ ఇన్నోవేషన్ ప్రాముఖ్యతను వివరించారు. డా. ఎస్. బాబు దేవసేనపతి స్మార్ట్ పవర్ నెట్ వర్క్స్ మరియు ఎఐ ఆధారిత లోప నిర్ధారణపై తన అనుభవాలను పంచుకున్నారు. మలేషియా యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సరవాక్కు చెందిన డా. జెనో పీటర్, అలాగే యూకే ఆస్టన్ యూనివర్సిటీలోని సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ రీసెర్చ్ సెంటర్ కు చెందిన డా. మనిముత్తు అరుణ్మాళి ఆన్లైన్ ద్వారా పాల్గొని, ఎఐ ఆధారిత ఎనర్జీ సిస్టమ్స్ మరియు సైబర్ సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ అభివృద్ధులను వివరించారు. డీన్ (రిసెర్చ్ ఇన్నోవేషన్) డా. అవిరేని శ్రీనివాసులు, విభాగాధిపతి డా. ఎం.ఎస్. సుజాత, మరియు ఇతర విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు. సదస్సు కన్వీనర్లు డా. వి. అరుణ్ మరియు డా. ఎస్. ప్రభు సదస్సు ముఖ్యాంశాలను వివరించి, అతిథులు, పాల్గొనేవారు మరియు ప్రాయోజకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైకుంఠ సమారాధన

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని దుర్గ సముద్రం గ్రామం నందు మంచి పేరు సంపాదించుకొని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేవారు ప్రతిరోజు పదిమందికి పైగా తన సొంత పొలంలో ఉపాధి పనులు కల్పించేవారు కీర్తిశేషులు బట్రెడ్డి కృష్ణారెడ్డి స్వగృహమునందు వైకుంఠ సమారాధన నిర్వహిస్తున్నట్లు తనయుడు మంజునాథరెడ్డి తెలిపారు బంధువులు చుట్టుపక్కల గ్రామాల నుంచి కార్యక్రమానికి విచ్చేసి భోజనం కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ నందు అడ్రస్ మకింగ్, కోప ట్రేడ్ నందు ఐ ఎం సి ,, పి.పి.పి విధానం అధ్యాపక (ఎటిఓ) పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కే ఆనంద్ తెలిపారు. అదేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు అర్హులైన అభ్యర్థులు ఈనెల తొమ్మిదవ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ కార్యాలయంను సంప్రదించాలన్నారు.

రాష్ట్ర స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలకు డీ.ఎం.పురం విద్యార్థి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాజ్యాంగ దినోత్సవం పురష్కరించుకుని జీ.డీ నెల్లూరులో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో డీ.ఎం పురం విద్యార్థి గోవర్ధన్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్.ఎం బొజ్జా రాము అధ్యక్షతన బుధవారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసారు.వక్తృత్వ , క్విజ్ పోటీల్లో సత్తా చాటి నియోజక వర్గ స్థాయిలో ద్వితీయ స్థానం పొందినందుకు గోవర్ధన్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం రవి,మాలతి,కిషోర్ కుమార్ , రంజిత్ కుమార్,బొజ్జా రాము,గ్రామస్థులు చంద్రశేఖర్,నిర్మల,అమ్ములు,గిరిజ,కాంతమ్మ, తోటి విద్యార్థులు అభినందించారు.

సంకరజాతి పేయ దూడల ప్రదర్శన

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండల పరిధిలోని వెజ్జుపల్లి గ్రామం నందు పశు సంతతి పరిశీలన కేంద్రము మరియు రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా సంకరజాతి పెయ్యి దూడల ప్రదర్శన సర్పంచ్ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఉమామహేశ్వరి సంయుక్త సంచాలకులు పశుసంవర్ధక శాఖ చిత్తూరు మరియు డాక్టర్ వాసు డిడి సంతాన పరీక్ష కేంద్రం అలాగే డాక్టర్ గోవిందయ్య డిడి పుత్తూరు మరియు డాక్టర్ మురళీమోహన్ సహాయ సంచాలకులు గంగాధర్ నెల్లూరు, సిబ్బంది, గ్రామ పాడి రైతులు అందరూ పాల్గొన్నారు. దేశ ప్రగతికి మూలం పశుసంతతి కోడెదూడలు అని సంయుక్త సంచాలకులు పేర్కొన్నారు. ఈ పథకం యొక్క ఉద్దేశం గురించి డాక్టర్ వాసు నిశితంగా రైతులకు తెలియపరుస్తూ దీని యొక్క ఉపయోగాలు అమలు గురించి తెలియజేశారు. క్షేత్రస్థా యిలో సంకర జాతి జెర్సీ ఆవులకి అత్యుత్తమమైన సంక రజాతి జెర్సీ ఆబోతులు అంటే ప్రోవే న్బుల్స్ వీర్యము అందు బాటులో ఉంచి అందున పుట్టిన డాటర్స్ ఈనిన తర్వాత మిల్క్ రికార్డింగ్స్ షెడ్యూల్ ప్రకారము తూచా తప్పకుండా చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా అంటే నామినేటెడ్ మాటింగ్ ద్వారా పుట్టిన కోడెదూడలను ప్రోవిన్ బుల్స్ అంటాము. డిఎన్ఏ టెస్ట్ నిర్వహించి మరియు కొన్ని సంక్రమించే వ్యాధులు పట్ల అంటే టీబి, జెడి బ్రూస్ ఎల్లోసిస్సు ఐ.బి.ఆర్ వంటి వ్యాధులకి నిర్ధారణ పరీక్షలు చేసి తద్వారా పుట్టిన కోడెదూడలు శరీర బరువు ఆధారంగా రైతుకి మాక్సిమం అంటే 22,000 వరకు వెచ్చించి రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వాటిని బుల్ స్టేషన్ కు పంపించి రాబోయే రెండు సంవత్సరాల కాలంలో వాటి నుంచి వీర్యం సేకరించి వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేసి తద్వారా వచ్చేటటువంటి వీర్యం ద్వారా మంచి పాడియావులు ఎక్కువ దిగుబడి పాలు ఇచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. కాబట్టి ఈ పి టి పి సేవలు ఏనలేనివి ఇవి పాడి రైతుల అభివృద్ధికి ఎంతగానో మేలు చేకూరు స్తుందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు వెజ్జుపల్లి గ్రామంలో 42 దూడలకి డి వార్మింగ్ మందులు మినరల్ మిక్సర్లు ఇతర మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. మరియు డాక్టర్ గోవిందయ్య మాట్లాడుతూ ప్రభుత్వము ప్రస్తుత పశు సంవర్తక శాఖ తరపున జరుగుతున్న స్కీమ్స్ గురించి కూడా వివరంగా రైతులకు తెలియజేశారు. ఈ సంకర జాతీ పెయ్యదూడల ప్రదర్శనలో భాగంగా బహుమతులు మొదటి మరియు రెండు మూడు బహుమతులు ప్రధానం చేశారు. అంతేకాకుండా ప్రతి రైతుకు కూడా ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. దీనివలన పేయ దూ డల పెంపకము అనేది ఎలా చేసుకోవాలో విసదీకరిం చారు. అంటే ఇప్పటి పేయా దూడలే రేపటి పాడి ఆవులు అనే ఉద్దేశం కూడా తెలపడం జరిగినది.

గర్భవతులకు సూచనలు సలహాలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రం డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు తీర్థం పీహెచ్ సి పరిధిలో ఉన్న దేవదొడ్డి గ్రామము నందు గర్భవతులకు ,మరియు చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమము జరిగినది. ఈసందర్భంగా డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం.కాంతమ్మ పత్రికా ముఖంగా తెలియజేస్తూ, గర్భంతో ఉన్నప్పుడు,కాన్పు సమయంలో ప్రమాదం జరగకుండా రెండు టిడి ఇంజెక్షన్లు వేసుకోవాలని, చిన్నపిల్లలకు బిడ్డ పుట్టిన వెంటనే మరియు 45రోజుల తర్వాత నెలనెల వ్యాక్సిన్ వేయించడం వలన టిబి, పోలియో, హెపటైటిస్,డిప్తీరియా కోరింతదగ్గు, తట్టు,టెటనస్ ,న్యూమ్మోనియా వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరిగింది.అలాగే గర్భవతులు నెలనెలా హాస్పిటల్ నందు పరీక్షలు చేయించుకోవాలని ,గర్భవతులు మంచిపోశకాలున్న ఆహారం తినాలని,కచ్చితంగా హాస్పిటల్ నందు కాన్పులు కావాలని వివరించడం జరిగింది .ఈకార్యక్రమంలో సి హెచ్ ఓ బేబి ఏ ఎన్ ఏమ్ వాణి, ఏ డబ్ల్యూ డబ్ల్యూ నాగవేని, ఆశాలు చరిత, జమున పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డులు అందరికీ చేరువ కావాలి

- డి.ఎం.హెచ్.ఓ బాలకృష్ణ నాయక్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : కేంద్ర ప్రభుత్వం అందించే ఆయుష్మాన్ భారత్ కార్డు ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ద్వారా పేద మరియు తక్కువ-ఆదాయ కుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణను అందించే పథకం. ఈ కార్డుతో, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి చెరువు కావాలని తిరుపతి జిల్లా డి.ఏం.హెచ్.ఓ డాక్టర్ బాలకృష్ణ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారి బాలకృష్ణ నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజర పట్టికను పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, ఓ.పి రికార్డు, మందులు గది, పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి మురళీధర్ రెడ్డి,వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలన్నారు.ఒక్కమాసానికి సుమారు 10 కాన్పులు చేయాలి, నెలకు సుమారు 1500 ఓపి, ఐ పి సంఖ్య పెంచాలన్నారు, ల్యాబ్ టెక్నీషియన్ సుమారు నెలకు 3000 పరీక్షలు చేపట్టాలన్నారు. అనంతరం పాత్రికేయలతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ హాస్పిటల్స్కు దీటుగా వైద్యం అందిస్తున్నారు డాక్టర్లు. పేద ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యం అందిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో జీవిస్తున్న వారికి ప్రభుత్వ వైద్య సేవలు సరైన అవగాహన లేకపోవడంతో ఖరీదైన వైద్యం పొందలేక ఆందోళన చెందుతున్నారు. పేదలకు ఆర్థిక భారం తగ్గడానికి ప్రభుత్వ వైద్యం వరం లాంటిదన్నారు. మధుమేహ వ్యాధి వ్యాధిగ్రస్తులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వారకి సేవలందిస్తున్నామన్నారు. కిడ్నీలు విఫలమైన వారికి డయాలసిస్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కిడ్నీ రోగులకు ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైద్యం ,పేదలకు తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందించడానికి ఆయుష్మాన్ భారత్ , ఆరోగ్యశ్రీ లాంటి కార్డు ద్వారా బడుగు బలహీన వర్గాల పేదలకి ఉచిత వైద్య అందిస్తున్నామన్నారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు రాత్రిపూట అత్యవసర సేవలు, డెలివరీలు తప్పనిసరిగా అందించాలని సిబ్బందిని కోరారు. ప్రాథమిక సిబ్బంది అందుబాటులో ఉండి 104 సేవలను ప్రతి సచివాలయంలో, మధుమేహ వ్యాధిగ్రస్తులు, థైరాయిడ్ మరియు పక్షవాతం వంటి జబ్బులకు పరీక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందాలంటే ఆన్ లైన్ లో నమోదు కచ్చితంగా చేసుకోవాలి. దీనివల్ల ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిస్థితి ఆన్ లైన్ రికార్డులలో పొందుపరచడం ద్వారా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుకోవచ్చు. ఈయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ కుమార్, సిహెచ్ఓ శివరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్, శివ కుమార్, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర -పాకాల : మెడికల్ కాలేజీల నిర్మాణానికి సంబంధించిన జీవోకు వ్యతిరేకంగా చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం పాకాల మండలంలోని దామలచెరువు గ్రామ పంచాయతీ బందార్లపల్లి గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ లకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చంద్రగిరి నియోజకవర్గంలో పాకాల మండలం నుండి ప్రారంభిస్తున్నట్లు మోహిత్‌రెడ్డి తెలిపారు. ముందుగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ప్రతి ప్రతి ఇంటికి వెళ్లి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ముతో మెడికల్ కాలేజీలను జగన్మోహన్‌రెడ్డి నిర్మిస్తే వాటిని ప్రభుత్వ తరపున నడపాల్సింది పోయి 66ఏళ్ల పాటు ప్రయివేటు వ్యక్తులు నడుపుకునేలా ప్రభుత్వం అడ్డగోలుగా జీవో విడుదల చేసిందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం అవడం వల్ల మెడికల్ సీట్లు అమ్ముకుని సంబంధం లేని వ్యక్తులు కోట్ల రూపాయలు సంపాదించుకుంటారే తప్ప పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుందన్నారు. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా వచ్చే ప్రభుత్వ ఆసుపత్రులు కూడా ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళతాయని, తద్వారా పేదలకు ఉచితంగా అందాల్సిన ఖరీదైన వైద్యం అందకుండా పోతుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా వచ్చే ఆసుపత్రుల్లో ఒక నెలకు ఒక లక్ష మందికి వైద్యం అందుతుందని, ఆ లెక్కన 17 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా వచ్చే ఆసుపత్రుల్లో 17లక్షల మందికి వైద్యం దొరుకుతుందని కావున అందుకు వ్యతిరేకంగా సంతకా లను సేకరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నంగా నరేష్ రెడ్డి, ఎంపీపీ లోకనాథం, హరి ప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్ రెడ్డి, భాస్కర్‌నాయుడు, మునీర్, సురేష్, లోకనాథం రెడ్డి మధుబాబు, రహీం, హసీన, మనోహర్‌రెడ్డి, వినా యక, హేమంత్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డీ, విష్ణు,మధురెడ్డి,కరుణాకర్,ఇమ్రాన్,అల్తాఫ్‌తదితరులుపాల్గొన్నారు.

మృతి చెందిన విలేకరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

– ఆర్థిక సహాయం, ఆశా వర్కర్‌గా ఉద్యోగం ఇప్పిస్తా

విశాలాంధ్ర - కార్వేటినగరం : మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజు టీవీ రిపోర్టర్ సాంబశివాచారి కుటుంబాన్ని రాష్ట్ర విప్, శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ పరామర్శించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో ఫోన్లో మాట్లాడి మృతిచెందన రిపోర్టర్ భార్యకు ఆశా వర్కర్ గా ఉద్యోగం ఇవ్వాలని, వారు పేద కుటుంబమని తెలియజేయగా ఆశ వర్కర్ గా ఇస్తానని కలెక్టర్ తెలియజేశారు. అదేవిధంగా వారి పిల్లలను కూడా పాఠశాలలో చదివించే ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. 108 వాహనంపై పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు. 108 వాహనం దాదాపుగా కార్వేటినగరం ప్రమాదం జరిగి 45 నిమిషాలు కు కూడా రాలేదని ఎమ్మెల్యే థామస్ కు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కూడా ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా కార్వేట్టారు మండల హెడ్ కోటర్స్ లో 108 వాహనం ఒకటి ఏర్పాటు చేయాలని కలెక్టర్కు తెలియజేశారు. అనంతరం ఆర్కేపేట గ్రామంలో వీధిలైట్లు డ్రైనేజీలు కాలువలు సరిగా లేవని మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ చంద్రమౌళి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ఎమ్మెల్యే సోదరులు విరాజా, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, పారిశ్రామికవేత్త ఎం మురళీకృష్ణ, టిడిపి నాయకులు చంద్రమౌళి రెడ్డి, హేమంత్ రెడ్డి, ఢిల్లీ బాబు రెడ్డి, హరి, నాగభూషణ్ రెడ్డి, మురళీమోహన్ వెదురుకుప్పం, బీగా ల రమేష్, దాసరి గణేష్, రవి యాదవ్,అప్పలరాజు, గణేష్ రాజు, సోము, రవికుమార్ దాము, పొద్దుటూరు రాజా, జన సైనికులు రాఘవ, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు జాతీయ రహదారిపై అదుపుతప్పి పడిన కారు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న హైవే రోడ్డు పై ఉన్న వంతెన పైకి కర్ణాటకకు చెందిన కారు అదుపుతప్పి పడిపోవడం జరిగినది. ప్రాంతంలో తీర్థం నుండి వాలుగా ఉన్నటువంటి రోడ్డుపై నుండి వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి అడ్డంగా నిర్మిస్తున్న బెంగళూరు చెన్నై జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జ్ పై పడిపోయినట్లు చూసినవారు తెలియజేస్తున్నారు. తీవ్ర గాయాలతో ఉన్నటువంటి క్షతగాత్రులను కుప్పం పీఇఎస్ ఆసుపత్రికి తరలించినట్లు విశ్వానీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. యాక్సిడెంట్ విషయాన్ని తెలుసుకున్న బైరెడ్డిపల్లి పోలీసు వారు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.



విధులకు హాజరుకాని ట్రెజరీ ఎస్‌టిఓపై చర్యలు చేపట్టండి

– బిజెపి నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర - పుంగనూరు: భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆయుబ్ ఖాన్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బి.నరసింహులు బుధవారం రోజున ట్రెజరీ కార్యాలయం నందు రిటైర్డ్ ఉద్యోగులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ప్రతిరోజు చిత్తూరు నుండి రావాల్సి ఉంటే ఆయన వారంలో రెండు రోజులు మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారన్నారు ప్రభుత్వ నిబంధనలు మేరకు స్థానికంగా నివాసం ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి సర్వీసు చేయాల్సిన ఎస్ టి ఓ చిత్తూరులో ఉండడం వలన విధులకు సరైన సమయంలో హాజరుకాకపోతున్నారన్నారు ఈరోజు స్వయంగా మేమే తమకు తెలిసిన వారి సమస్యల పరిష్కారం కోసం ఒక గంటకు ఆఫీసుకు వెళ్లిన ఆయన విధులుకు హాజరు కాలేదన్నారు అంతేకాకుండా ఆఫీసులో పనిచేసే ఉద్యోగులు సైతం హాజరుకాకుండా పోతున్నారని దీనివలన రిటైర్డ్ ఉద్యోగులు ఉద్యోగస్తులు తమ జీతభత్యాల కోసం బిల్లలు సమర్పించుకోవడం కొరకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని మాకు తెలియజేశారన్నారు అంతే కాకుండా గ్రామ అభివృద్ధికి సంబంధించిన బిల్లులు సర్పంచ్ ట్రెజరీ ఆఫీస్ కి తీసుకొని వస్తే వారు బిల్లులు చేయడం కొరకు తమకు నగదు ముట్టు చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు మా దృష్టికి రావడం జరిగింది అన్నారు మొన్నటికి మొన్న ఒక రిటైర్డ్ ఉద్యోగి నడవలేని పరిస్థితిలో ఉంటే వారి సమీప బంధువు ద్వారా తమ సమస్య పరిష్కారం కోసం ట్రెజరీ ఆఫీస్కు వస్తే 20000 రూపాయలు ముట్టి చెప్తే తప్ప మీ పని చేయలేమంటూ అధికారులు ఆ రిటైర్డ్ ఉద్యోగికి తెలిపినట్లు సమాచారం కూడా మా దృష్టికి రావడం జరిగింది అన్నారు కాబట్టి విధులకు సక్రమంగా హాజరు కానీ మామూలు మత్తులో ఉద్యోగస్తులను రిటైర్డ్ ఉద్యోగులను గ్రామ సర్పంచులను ఇబ్బంది పెడుతున్న ఎస్టిఓపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఆయనపై చర్యలు చేపట్టకపోతే రాబోయేరోజుల్లో నిరాహార దీక్ష ఆఫీసు ఎదుట చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు.

అభివృద్ధి చేసిన మా నాయకులపై ఆరోపణలు చేయడం తగునా

మాజీ ఎంపీ రెడ్డప్ప

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు వైయస్సార్ పార్టీ చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి పార్టీ నాయకులు కౌన్సిలర్లతో కలిసి బుధవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ రెడ్డప్ప చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ మంగళవారం రోజున స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మా శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని వ్యక్తిగత దూషణలతో విమర్శించడం జరిగిందన్నారు మా నాయకులు నియోజవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని చెత్త తొలగించలేదని ఆరోపణలు చేయడం జరిగిందన్నారు ఈ ఆరోపణలను మా పార్టీ నుండి ఖండిస్తున్నామన్నారు. చెత్త తొలగించుకునే మూడు పర్యాయాలు స్వచ్ఛ పుంగనూరు స్వచ్ఛ మున్సిపాలిటీగా అవార్డులు వస్తాయా అని వారు పేర్కొన్నారు టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా స్వచ్ఛ మున్సిపాలిటీగా అవార్డు ఇచ్చారన్నారు అలాంటప్పుడు మీ ప్రభుత్వము కళ్ళు మూసుకుని మా మున్సిపాలిటీకి స్వచ్ఛ మున్సిపాలిటీ ఇస్తుందా అని వారు విమర్శించారు ఇకపోతే ఎలాంటి అభివృద్ధి చేయలేదని పట్టాభిరామ్ విమర్శించారన్నారు .పుంగనూరు నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో రాజంపేట ఎంపీ నిధులు శాసనసభ్యుల నిధులు కోట్ల రూపాయలు నియోజవర్గంలో ఖర్చుపెట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు అందులో ఆర్టీసీ డిపోని నెలకొల్పడం ఒక మినీ బైపాస్ రోడ్ ఒక పెద్ద బైపాస్ రోడ్డు ను మా ప్రభుత్వంలో వేశామన్నారు. అంతే కాకుండా పుంగమ్మ చెరువు కట్టపై ట్యాంక్ బండ ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి పార్కులు నెలకొల్పడం జరిగిందన్నారు అంతే కాకుండా పట్టణ పరిధిలో ఎండిఓ ఎంఆర్ఓ విద్యుత్ కార్యాలయాలను మా ప్రభుత్వంలోనే మా నాయకులు నిర్మించారన్నారు మురుగునీటి కాలువలు పల్లెల్లో రోడ్లు మురుగునీటి కాలువలు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన ఘనత మా నాయకులకు దక్కుతుందన్నారు. టిడిపి నాయకులు చేర్చుకోస్తే చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని సవాలు విసుగుతున్నామన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఇతవు పలుకుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ మండల పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఇర్ఫాన్ మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర కౌన్సిలర్లు అమ్ము కొండవీటి నటరాజ రేష్మ రమణ కాళిదాసు ఖాదర్ బాషా మహబూబ్ బాషా సలామత్ రమణ ఇంచార్జ్ శ్రీనాథ్ జై కృష్ణ నరేష్ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక దారిని ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలి

- నాంచారం పేట ఎస్సీ కాలనీ వాసులు ధర్నా

విశాలాంధ్ర - గూడూరు : చిల్లకూరు మండలం ముత్యాలపాడు పంచాయతీ నాంచారం పేట గ్రామం ఎస్సీ కాలనీ వాసులు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నాంచారం పేట లో నివసిస్తున్నామని స్మశానానికి వెళ్లే దారిని ఇటీవల ప్రారంభించిన రియల్ ఎస్టేట్ సంస్థ మూసివేసిందని స్మశానానికి వెళ్లే దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు వెంటనే సమస్యని పరిష్క రించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో నాంచారం పేట ఎస్సీ కాలనీ వాసులు , తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర - గూడూరు : కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయంలో శివపార్వతులకు విశేషాలంకరణ ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు భక్తు లు అధిక సంఖ్యలో హాజరై దీపాలను వెలిగించి శివపార్వతులను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు .గూడూరు పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో కార్తీక పౌర్ణ మి సందర్భంగా మహా శివునికి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాన్ని డాక్టర్ జనార్దన్ రెడ్డి రోహిణి దంపతులు నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు .గూడూరు పట్టణ సమీపంలోని కాశీ లేఔట్ లో ఉన్న శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం సందర్భంగా స్వామివారికి అభిషేకం విశేషా ఆలంకరణ వైభవంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అయ్యప్ప మాల ధారణ భక్తులు స్వామివారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు .

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మైనారిటీ నాయకుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, కేంద్ర టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ప్రజాదర్బారు లో కలిసి మైనారిటీ సమస్యలపై వినతి పత్రం మైనారిటీల కార్యవర్గ కార్యదర్శి షేక్ సందాని అందజేశారు. ఈ సందర్భంగా మైనా రిటీ సమస్యలను పరిష్కరిస్తా అన్నారు.

ఎంపీడీవో పలమనేరు బాలాజీకి ఈస్తటిక్స్ సాహిత్య పురస్కారం

విశాలాంధ్ర - పలమనేరు : సాహిత్య రంగంలో ప్రతిష్టాత్మకమైన ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని స్థానిక కవి రచయిత పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ కవితా సంపుటి లోపలేదో కదులుతున్నట్టుకి ప్రకటించారు. 40 వేల రూపాయల నగదుసహా ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని నవంబర్ 9వ తేదీ ఆదివారం ఖమ్మంలో జరిగే సాహిత్య కార్యక్రమంలో పలమనేరు బాలాజీ అందుకుంటారు. జాతీయస్థాయిలో 90 కవితా సంపుటాలు పోటీకి రాగా పరిశీలన అనంతరం 40 వేల రూపాయల ప్రధాన అవార్డు ను పలమనేరు బాలాజీకి ప్రకటిస్తున్నట్లు నిర్వాహకులు రవి మారుత్ (ఖమ్మం) తెలియజేశారని రచయిత తెలిపారు.కవి కథకుడు నవలాకారుడు విమర్శకుడిగా మూడున్నర దశాబ్దాలకు పైగా తెలుగు సాహిత్య రంగంలో కృషి చేస్తున్న పలమనేరు బాలాజి తన రచనలకు గాను ఇప్పటికీ రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చే రాష్ట్ర తెలుగు భాషా పురస్కారాన్ని పొందారు. కందుకూరి వీరేశలింగం పంతులు పురస్కారం స్మైల్ పురస్కారం నూతలపాటి గంగాధరం పురస్కారం,తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, మాడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కారం,గీతాంజలి స్మారక పురస్కారం,కెనడా తెలుగు తల్లి పురస్కా రం,సడ్లపల్లి కథా పురస్కారాన్ని ఇప్పటివరకు అందుకు న్నారు. ఆంగ్లం సహా అన్ని భారతీయ భాషల్లోకి వీరి కవిత్వం అనువాదం అయింది.కథలు కన్నడంలోకి, కవిత్వం ఆంగ్లంలోకి కన్నడంలోకి అనువదించబడి ప్రచురించబడ్డాయి. పలమనేరు బాలాజీకి అవార్డు రావడం పట్ల పలు సాహిత్య సంస్థలు, రచయితల సంఘాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు సమస్య పరిష్కారంలో ఎమ్మార్వో ప్రసన్నకుమార్

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల పెద్ద చెల్లారిగుంట రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 174/7లో గల 1.26 ఎకరాల భూమి హక్కులపై వివాదం చెలరేగింది.ఈ భూమిని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు నారాయణప్ప, కృష్ణప్ప, శంకరప్ప కుటుంబాలు తమ తాతల కాలం నుంచే సాగు చేసుకుంటూ జీవనాధారంగా చేసుకున్నారని పేర్కొన్నారు. అయితే, ఇటీవల అదే గ్రామానికి చెందిన జి.అశోక్ కుమార్, ఆయన భార్య గౌరమ్మ రెవిన్యూ సిబ్బంది సహకారంతో ఈ భూమిని తమ పేర్లకు పట్టా మల్లించుకున్నారని ఎస్సీ కుటుంబాల వారు ఆరోపించారు. భూమి రికార్డులు ఇతరుల పేర్లకు మార్చబడిన విషయం తమకు తెలియకుండానే జరిగిందని,అది తెలుసుకున్న తర్వాత అశోక్ కుమార్ దంపతులు దౌర్జన్యంగా ప్రవర్తించారని,నారాయణప్ప కుమారుడు చంద్రప్ప మీడియాకు తెలిపారు.మంగళవారం తహసిల్దార్ ప్రసన్నకుమార్, పోలీసు అధికారులు, రెవిన్యూ సిబ్బంది భూమి వద్దకు వెళ్లి సర్వే నిర్వహించేందుకు ప్రయత్నించగా, ఎస్సీ కుటుంబాల వారు అక్కడికి చేరుకుని తమకు అన్యాయం జరిగిందని రెవెన్యూ అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ,ఎవరైతే నిజంగా సాగు చేస్తున్నారో వారికి న్యాయం జరుగుతుందని,పూర్తి వివరాలతో కలెక్టర్ గారికి నివేదికపంపిస్తామని తెలిపారు. బాధితులు మాట్లాడుతూ ఎస్సీ కులాలకు సంబంధించిన వీరు అనేక సంవత్సరాలుగా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నభూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు మళ్లించడం దారుణమని, అధికారాలు ఈ వ్యవహారాన్ని నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్వో క్షేత్రస్థాయిలో పొలాన్ని పరిశీలించి జిల్లా స్థాయి అధికారులకు నివేదికను పంపడం జరిగినది. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ జయశ్రీ హెడ్ కానిస్టేబుల్స్ రామకృష్ణ, నాగరాజు మరియు కానిస్టేబుల్స్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

కార్తీక దీపారాధన సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని స్థానిక మృత్యుంజయశ్వర ఆలయం నందు అత్యంత వైభవంగా ఉదయం 5 గంటల నుండి భారీ సంఖ్యలో మహిళలు దీపారాధన సందర్భంగా వచ్చిన భక్తులకు బోయకొండరమణ మనీ కుటుంబ సభ్యులచే అన్న ప్రసాదం నిర్వహిం ప్రజా కార్తిక పౌర్ణమి కి బోయకొండలోని ఆలయాల్లోనూ అన్న ప్రసాదం నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నదన్నారు

చెత్త సేకరణకు ఈ ఆటోల పంపిణీ

చెత్త బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర - చిత్తూరు : కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఎం ఎజేవై (ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన) ద్వారా గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం మంజూరైన ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే స్వయంగా ఆటోను నడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు ఉదన్నారు. ఈ ఆటోలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను శుభ్రంగా ఉంచడంతో పాటు, వ్యర్థాలను సరైన రీతిలో ప్రాసెస్సింగ్ చేసి ఆదాయాన్ని పొందాలన్నారు. మండలంలోని వెంగమాంబ పురం, వసంతాపురం, మరకాలకుప్పం,, బొమ్మసముద్రం, శ్రీరంగంపల్లి గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బానాయుడు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శ్రీకాళహస్తిలో బాధితుల ఇంటి వద్దకే వెళ్లి బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ చేశారు. మొత్తం ఏడు మందికి రూ.4,61,534లు చెక్కుల రూపంలో అందించారు. ఇందులో బి.మల్లేశ్వరికి రూ.27,941లు, ఏ. పరమేశ్వరికి 25వేలు, ఎస్ నరేష్ కు రూ.84,928లు, ఏ. రాంప్రసాద్ కు రూ.1,76,499లు, ఎల్. గోపాల్ కురూ.20,524లు, బి. బుజ్జమ్మకు రూ.90,728లు, పి. నీరజకు రూ.35,914లు వంతున అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, గోవిందు, శివ, కరీం, షఫీ, వెంకటేష్ చౌదరి, అస్మత్, రామచంద్రయ్య , కరీం, జహీర్ అహ్మద్, దారా పాండు, కేవీ ప్రతాప్, నాగరాజు, నెమళ్లూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మోహన్ దాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కార్వేటినగరం: మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన బి మోహన్ దాస్ కుటుంబాన్ని వారి స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పరామర్శించి ఆరోగ్యంపై క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. మోహన్ దాస్ వారి తల్లిదండ్రులు కు ధైర్యం చెప్పారు. ఆరోగ్యం కుదుట పడేంత వరకు విశ్రాంతి తీసుకోమని సూచించారు. ఎమ్మెల్యే పెట్ట ఎంపీడీవో టి చంద్రమౌళి, జనసేన ఇన్చార్జ్ పొన్న యుగంధర్, ఎమ్మెల్యే సోదరులు రాజా, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా య్ యాదవ్, టిడిపి నాయకులు చంద్రమౌళి రెడ్డి, రవి యాదవ్, హేమంత్ రెడ్డి, ఢిల్లీ బాబురెడ్డి, నాగభూషణ్ రెడ్డి, దాసరి గణేష్ జనసైనికులు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : స్థానిక త్యాగరాజావీది లోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థాన ంలో రెడ్ సంస్థ ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా డాక్టర్ రోహినమ్మ విచ్చేశారు. దాతలుగా స్వర్ణమ్మ - పరమేశ్వరమ్మ ఐదు వేల రూపాయలు అందజేశారు . ఈ కార్యక్రమం లో,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు బి.మాధురి,కార్యదర్శిలక్ష్మీ,పవిత్రఇంకా రెడ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర- గంగవరం: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SGFI) ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తేదీన ముగిసిన అంతర్ జిల్లాల క్రీడా వాలీబాల్ క్రీడా పోటీలలో చిత్తూరు జిల్లా తరపున సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ముగ్గురు (అబ్దుర్ రెహమాన్, హితేష్, మొహమ్మద్ సైఫ్) ప్రాతినిధ్యం వహించారు. అందులో నుంచి సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న అబ్దుర్ రహమాన్ ఖాన్ అను విద్యార్థి నవంబర్ 2తేదీన పలమనేరు లో ముగిసిన, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అంతర్ జిల్లాల అండర్-19 విభాగంలో వాలీబాల్ పోటీలలో చిత్తూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఆ పోటీలలో అతను చూపిన ప్రతిభ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకి ఎంపికై రాబోయే 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ లో నవంబర్ 12-17 మధ్య జరగబోయే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇదే విద్యార్థి గత సంవత్సరం అంటే అతను మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ పోటీలలో కూడా అండర్ 17 గ్రూప్ నందు జాతీయస్థాయిలో పోటీలలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని మరియు అతనికి సంపూర్ణ సహకారం అందిస్తున్న అతని తండ్రి మంచి క్రీడాకారుడు అయిన దావూద్ ఖాన్ గారిని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో కళాశాల డైరెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ మా కళాశాల తరఫున మంచి క్రమశిక్షణ, విద్యతోపాటు క్రీడలకు కూడా ముఖ్య ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎంవిఆర్ రెడ్డి ప్రిన్సిపాల్ప్రమోద్కుమార్ పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ కన్వీనర్గా హెచ్ లక్ష్మమ్మ

విశాలాంధ్ర - పలమనేరు : బహుజన సమాజ్ పార్టీ తరఫున పలమనేరుకు మహిళ అసెంబ్లీ కన్వీనర్ గా ముడివారిపల్లి గ్రామానికి చెందిన హెచ్ లక్ష్మమ్మను ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ శివాజీ గోవిందయ్య ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఎన్నిక చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం పరితపిస్తూ బహుజన రాజ్యాధి కారం సాధన కోసం అహర్నిశలు శ్రమపడతానని. తెలిపారు.నన్ను ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

ఎపి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రభుత్వ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం

అధ్యక్ష కార్యదర్శులుగా భవ్య శ్రీ.పి.బి.బాలసుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - పలమనేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రభుత్వ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా కమిటీ ఎన్నికలను చిత్తూరు లోని సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ వారి కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.పీ మహేష్ కుమార్ వ్యవహరించగా కమిటీలోని పదవులన్నిటికీ నామినేషన్ స్వీకరించారు. అన్ని పదవులకు ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో జిల్లాకు నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన భవ్యశ్రీ ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పలమనేరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో పనిచేస్తున్న పి.బీ. బాలసుబ్రమణ్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శవల్ నవోదయ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బాబు , రాష్ట్ర కోశాధికారి ఎస్కే నూర్ భాషా , అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరావు ,వర్కింగ్ ప్రెసిడెంట్ నబి అహ్మద్ ,చిత్తూరు , మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘ నాయకులు నాగరాజు, కిరణ్,మురళి భార్గవ్,రమణ తదితరులు పాల్గొన్నారు

టిడిపిలో చేరిన 70 కుటుంబాలు

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం మండలం ఉర్ల ఓబనపల్లి పంచాయతి నుండి 50 కుటుంబాలు, మొట్లచేను పంచాయతి నుండి 27 కుటుంబాలు వైసిపి ని వీడి తెదేపా లోకి చేరారు అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్ తెలిపారు. ఆయనతో పాటు పికెఎం ఉడా చైర్మన్ సురేష్ బాబు, ఏపి ఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, మండలపార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ,క్లష్టర్, యూనిట్ ఇన్చార్జిలు, శ్రీనివాసులు,శరవణ, సర్పంచ్ జెకె సంతోష్, కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో రెస్కోచైర్మన్ ప్రతాప్, కడా మెంబర్ లు సుగుణమ్మ, సతీష్, రామచంద్ర,నాయకులు సాంబశివం, విభూషణ, బగిడి వెంకటేష్, వల్లియప్ప, కదిరప్ప, విజయకుమార్, మోహన్, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జి లు,కో బూత్, యూనిట్ ఇన్చార్జి లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర -పాకాల : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే జయదేవనాయుడు జన్మదిన వేడుకల్లో చంద్రగిరి నియోజక వర్గ వైకాపా ఇంచార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం జయదేవ నాయుడు జన్మదినం కావడంతో పాకాల పట్టణంలోని శ్రీ సత్యమ్మగుడి వీధిలోని జయదేవ నాయుడు ఇంటికి వెళ్లిన మోహిత్‌రెడ్డి జయదేవ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో సత్కరించి ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఈ జన్మదిన వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పాటు పాకాల మండలంకు చెందిన వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటపొలాలపై ఏనుగుల దాడులు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని అటవీ సమీప ప్రాంతమైన పీఎంకే తాండా గ్రామానికి చెందిన రైతులు పండిస్తున్న వరి, తదితర పంటల పై జంట ఏనుగులు మంగళవారం రాత్రి సమయంలో పంటలపై దాడి చేసి తిన్నన్నంత తిని తొక్కి నాశనం చేశాయని దీంతో సుమారు 50 వేల రూపాయలు నష్టం వాటిలిందని బాధిత రైతులు చంద్రశేఖర్ నాయక్, కృష్ణా నాయక్‌లు వాపోయారు సంబంధిత అధికారులు తమ పంటను పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

విద్యార్థుల ఆధార్ అప్డేట్ కార్యక్రమంలో ఎంపీడీవో

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి బైరెడ్డిపల్లి మండలం లో గత 15 రోజుల నుండి విద్యార్థుల ఆధార్ అప్డేట్ కార్యక్రమం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి ఆధార్ అప్డేట్ సెంటర్ లను పర్యవేక్షించారు ఇందులో భాగంగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించడం జరిగినది అక్కడి ఆధార్ అప్డేట్ విషయాలను సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మనోరంజని గారిని అడిగి తెలుసుకున్నారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎస్.స్వర్ణలత అజ్మత్ అలీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపటం మండలంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటు కారణ చేయడాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలములోని తలపలపల్లె గ్రామములో వైఎస్ఆర్ పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో శ్రీకాంత్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎడా ధర్నాకి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ విమర్శల పాలవుతుందని ఆయన ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు తలపాలపల్లి బాబు రెడ్డి, మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అమర్నాథరెడ్డి, రాష్ట్ర బీసీ నాయకులు యం.బండపలి ఎంపీటీ,సీయతీస్ ,వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి ,మాజీ మండల కన్వీనర్ రాజా రత్నం రెడ్డి ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు దొరస్వామి రెడ్డి ,సోషల్ మీడియా నవీన్ రెడ్డి ఆకనంటబట్టు సర్పంచ్ ఎంఎస్ మనీ ,బీసీ నాయకులు గోవిందం రాజులు, త్యాగరాజులు ,దళిత నాయకులు రామ్మూర్తి, నిరంజన్ రెడ్డి ,రామ్మూర్తి రెడ్డి ,నందయ్య ,వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎస్టీ లకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు

విశాలాంధ్ర-పలమనేరు : ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద లకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు తహశీల్దారు ఇన్బనాధన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు పొంది ఉండి, ఇంతవరకూ వారి పేరు మీద గ్యాస్ కనెక్షన్ లేకపోతే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

తుఫాను బాధితులకు ఆదుకునేందుకు ప్రభుత్వం సహాయక చర్యలు : గౌనివారి

విశాలాంధ్ర - రామకుప్పం : ఇటీవల రాష్ట్రంలో ఇటీవల కురిసిన తుఫానుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మేమున్నామంటూ బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకోవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాను బాధితులకు సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆదుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు అదేవిధంగా గతంలో విపత్తుల సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటన చేయకనే ఇప్పుడు కావాలని మొక్కుబడి పర్యటనకే పరిమితం కావడం హాస్యాస్పదం గా ఉందని ఎద్దేవా చేశారు

పుత్తూరులో కొత్త వైన్ షాప్ పై ఆందోళన

తిరుపతి రోడ్డులో గౌడ వైన్స్ ప్రారంభానికి ప్రజల నిరసన

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బుధవారం కొత్తగా ప్రారంభమవుతున్న గౌడ వైన్స్ షాప్‌పై స్థానిక ప్రజలు, మహిళలు, చుట్టుపక్కల వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైన్ షాప్ ప్రారంభాన్ని వ్యతిరేకిస్తూ వారు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ప్రజలు మాట్లాడుతూ ఆ ప్రాంతం పాఠశాలలు, దేవాలయాలు, బస్టాండ్ వంటి ప్రజా ప్రదేశాలకు దగ్గరగా ఉండటంతో మద్యం దుకాణం ఏర్పాటు అనుచితమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ బాలికల హైస్కూల్, కళాశాల విద్యార్థులు ప్రతిరోజూ ఈ మార్గంలోనే ప్రయాణిస్తారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఓపెన్ ప్లేస్ ఎక్కువగా ఉండటంతో రాత్రి వేళల్లో మందుబాబులు చేరి మహిళలు, పాదచారులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని ప్రజలు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.ప్రజల ఆందోళనను ప్రభుత్వం గమనించి, ఎక్సైజ్ శాఖ ద్వారా స్థల పరిశీలన జరపనుంది. చట్టపరమైన నియమావళి ప్రకారం షాప్ స్థలం అనుమతుల దూరం, ప్రజా సౌకర్యాల సమీపత తదితర అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికార వర్గాలు వెల్లడించాయి.ప్రజల నిరసనతో ప్రస్తుతం వైన్ షాప్ ప్రారంభం తాత్కాలికంగా నిలిపివేయబడింది.

శేషాద్రి స్వామి గుడిలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని శేషాద్రి స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం ప్రత్యేక అభిషేకము అన్నదాన కార్యక్రమం జరిగినది ప్రతినెల పౌర్ణమి నాడు ఈ ఆలయం నందు ఈ కార్యక్రమాలు జరుగుతున్నవి ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఆలయ ధర్మకర్త జనార్ధన గౌడ్ కుమారుడు ధనుంజయ గౌడ్ కుటుంబ సభ్యులు జరిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ తెలుగుదేశం అధ్యక్షులు జై కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని బూడిదమిట్టలో బుధవారం పురపాలకసంఘ అధికారులు అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. సర్వే నెంబరు 352లో ఆర్డీ శ్రీధర్ అనధికారికంగా అక్రమ నిర్మాణం చేపట్టాడు. పురపాలకసంఘ అధకారులు గుర్తించి కమిషనర్ భవానీ ప్రసాద్‌కు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది బుధవారం అక్కడికి చేరుకుని సర్వే నిర్వహించి అక్రమ కట్టడంగా గుర్తించారు. దానిని సిబ్బంది తొలగించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ అనధికార భవనాలు నిర్మించినా పురపాలకసంఘ కాలువను ఆక్రమించి భవనాలు నిర్మించినా... రోడ్డును ఆక్రమించి కట్టడాలను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్, 1965 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిశ్చితార్థ కార్యక్రమంలో కొట్టేసాయి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని వివిధ శుభ కార్యాలయాల్లో పాల్గొన్న ఆలయ చైర్మన్ కొట్టేసాయి. బుధవారం సన్నిహితులైన టువంటి బత్తయ్య కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపిన చైర్మన్. ఆయనతోపాటు పట్టణ ప్రముఖులు మిత్రులు పార్టీ శ్రేణులు ఉమ్మడి పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మణికంఠేశ్వర స్వామి ఆలయములో కార్తీక పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర-పూతలపట్టు:- పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు ఈరోజు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ కేంద్రం లోని మైనారిటీ షాదీ ఖానా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని కొంతమంది ఆకతాయి యువకుల వల్ల రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని షాదీ ఖానా పరిసరాల లోని నివసించే కుటుంబాలు ఎస్ ఐ వెంకట మోహన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన షాదీ ఖానా పరిసరాలను సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ షాదీ ఖానా నిరుపయోగంగా ఉండటంతో దీనిని అదునుగా చేసుకుని కొంతమంది ఆకతాయి యువకులు అడ్డాగా మార్చుకున్నారని ఇక నుండి ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీ వినాయక స్వామి సేవలో మాజీ చీఫ్ సెక్రటరీ

విశాలాంధ్ర-పూతలపట్టు : పూతలపట్టు నియోజక వర్గం ఐరాల మండలం,శ్రీ స్వామివారిని దర్శించు కున్న మాజీ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, సూపరింటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

బంగారు ఆభరణాల చోరీ



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఒకటవ పట్టణ పరిధిలోని ఓ ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీకి గురైన సంఘటన చోటుచేసుకుంది.రెండోపట్టణ సీఐ శ్రీనివాస్ వివరాల మేరకు స్థానిక మిట్టపాళెం ప్రాంతంలోని నివాసముంటున్న శారదమ్మ, మల్లికార్జున దంపతులు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం వీరిద్దరు ఇంటికి తాళాలు వేసుకుని పాఠశాలకు వెళ్లారన్నారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి వీరి గేటుకు వేసివున్న తాళం మారిపోయి ఉండటాన్ని గమనించి చోరీ జరిగినట్లు భావించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో క్లూస్ టీం పిలిపించి వేలిముద్రలను సేకరించామన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టుకుని ఇం టిలోనికి ప్రవేశించి బీరువాను తెరిచి అందులో లాకర్లో ఉన్న సుమారు 19 సవర్ల బంగారు ఆభరణాలను అపహరించుకు వెళ్లారన్నారు. ఈ మే రకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఘనంగా టీడీపీ యువనేత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టీడీపీ యువనేత సాల పాక్షి నవీన్ జన్మదిన వేడుకలను పట్టణంలోని టీడీపీ సీనియర్ నాయకుడు లక్ష్మనేని మధుబాబు ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నవీన్‌ను పలువురు శాలువాలతో పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పంచిపెట్టారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి ఇలాంటిజన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఏఐ ఒక్క సాధనం కాదు.. అది భవిష్యత్తును నిర్మించే శక్తి

అపోలో యూనివర్శిటీ విసి డా. హెచ్. వినోద్ భట్

విశాలాంధ్ర - చిత్తూరు : ది ఆపోలో యూనివర్శిటీలో యునిసెఫ్, స్కిల్ రూట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన "ఉచిత కృత్రిమ మేధస్సు చాట్‌జిపిటి శిక్షణా కార్యక్రమం" బుధవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా తరగతులను వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డా. వినోద్ భట్ మాట్లాడుతూ "కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు ప్రతి రంగంలో విస్తరిస్తోంది. విద్యార్థులు దీనికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. ఏఐ కేవలం ఇంజనీరింగ్ విభాగానికి మాత్రమే పరిమితం కాకుండా, వైద్య రంగం సహా అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. భవిష్యత్తులో ప్రతి రంగంలోనూ ఏఐ ప్రాధాన్యం మరింతగా పెరుగుతుంది. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం కావడంలో కూడా ఎంతో సహాయపడతాయి" అని తెలిపారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డా. డి. జగదీశన్ మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ప్రత్యక్ష బోధన శిక్షణ కార్యక్రమంలో, వివిధ పరిశ్రమల నుండి వచ్చిన ఆరుగురు నిపుణులు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు యొక్క మూల సూత్రాలు, దాని పారిశ్రామిక వినియోగాలు, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన పొందనున్నారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు యునిసెఫ్ ధృవపత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ రూట్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ భూపతి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు ప్రొఫెసర్ మురళీకృష్ణ, డా. సుదీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి: ఆర్డీవో

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే వచ్చే అర్జీలను త్వరితగ తిన పరిష్కరించాలని నగరి ఆర్డీవో అనుపమ అన్నారు. బుధవారం కార్వేటినగరం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మ్యూటేషన్, మీసేవ,సచివాలయం నుండి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పొలాలకు, స్మశానవాటికలకు దారి సమస్య ఉన్నట్లయితే సర్వే చేసి దారి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు, రైతులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా వీఆర్వోలు పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగరాజు, డిటి స్వరూప రాణి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు,హెచ్ డిటి లోకేష్,సర్వేయర్ మారుకొండయ్య,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ప్రకాశం జిల్లా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి వేర్వరుగా దర్శించుకున్నారు. ఆలయ ఈవో బాపిరెడ్డి, ఏఈవోలు విద్యాసాగర్ రెడ్డి, మోహన్, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్, ఆలయ ఇనస్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతోసన్మానించి... స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కాణిపాకం శ్రీ వరసిద్ధిని సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,శ్రీ స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరితోపాటు చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ , స్వామివాని దర్శించుకున్నారు, వీరిని ముందుగా దేవస్థానం అతిథి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఏఈఓలు రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

డ్వాక్రా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ట్రైనీ కలెక్టర్ సందీప్

విశాలాంధ్ర - చంద్రగిరి: డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు స్థిరమైన జీవనోపాధులను ఏర్పరచుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ట్రైనీ కలెక్టర్ సందీప్ సూచిం చారు. చంద్రగిరి పట్టణంలోని పుట్టాలమ్మ గుడి కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం నిర్వహించిన విజన్ బిల్డింగ్ (లక్ష్యాలను నిర్దేశించుకునే) శిక్షణా కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి పంచా యతీ పరిధిలోని గ్రామసంఘాల లీడర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సందీప్ మాట్లాడుతూచంద్రగిరి మండలంలోని 10 గ్రామసంఘాలను మోడల్ గ్రామసంఘాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ప్రతి సంఘ సభ్యులు స్థిరమైన జీవనోపాధిని కలిగి, విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, మౌళిక సదుపాయాలు, ఆస్తి సృష్టి, సాంకేతిక శిక్షణ వంటి అన్ని రంగాల్లో అవగాహన పెంచుకోవాలి. మహి ళల ఆర్థిక స్థితి మెరుగుపడితేనే గ్రామీణ అభివృద్ధి సాధ్యమ వుతుంది అని పేర్కొ న్నారు. డిఆర్డిఏ పిడీ శోభన్ బాబు మాట్లాడుతూ మునగ సాగు, వెదురు సాగు, తేనెటీగల పెంపకం, కొరమేను చేప పిల్లల పెంపకం వంటి కొత్త జీవనోపాధి ప్రాజెక్టులకు 35% సబ్సిడీతో బ్యాంక్ రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలి అని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా వార్షిక కార్యాచరణ ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ కేంద్ర కార్యాలయం విజయవాడ నుండి ఐబి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్ రావు, గుంటూరు ఏపిడీ ప్రతాప్ రావు, డిపిఎంలు శోభా రాణి, వెంకటేష్, ట్రైనర్లు అంబమ్మ (నంద్యాల), వెంకటేశ్వరరావు (కడప), ఓబులేసు (అనంతపురం) తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏడు జిల్లాలకు చెందిన 21మంది ఏపిఎంలు, చంద్రగిరి మండలం వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డీసీ గంగయ్య (ఏపిఎం, వెలుగు, చంద్రగిరి) సమన్వయం చేశారు.

రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ సోదాలు

- ముమ్మరంగా డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న అధికారులు
- డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్ల దుకాణాలకు తాళాలు వేసిన వైనం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంపై బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు. ఆనంద రెడ్డి పై వచ్చిన అవినీతి ఆరోపణలపై కార్యాలయంలోని క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్ ల శైలిపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న భూములను సైతం రిజిస్ట్రేషన్లు చేశారన్న ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఏసీబీ దాడులు ప్రారంభం కాగానే సబ్ రిజిస్టర్ కార్యాలయం చుట్టూ కంచుకోట లా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు దుకాణాలకు తాళాలు వేసి వెళ్లిపోయారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్టర్ ఆనందరెడ్డి తో పాటు కార్యాలయంలోని సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. దాడులు ముగిసే వరకు లోపలికి బయట వారిని ఎవరిని అనుమతించలేదు. ముఖ్యమైన ఫైళ్లను అధికారులు స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు. ఈ దాడులు అర్ధరాత్రి వరకు కొనసాగుతుందని సమాచారం.. ఈ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ఏసీబీ అధికారులు తీసుకునే నిర్ణయం పైన ఆధారపడి ఉంది.

వైభవంగా రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు

నంది వాహనంపై ఊరేగిన శివపార్వతులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామంలో వెలసిన శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. రుద్ర పాదాల ముక్కోటి దేవాలయంలో అగస్త్య మహాముని క్షేత్రమైన ఈ పుణ్యస్థలంలో బుధవారం రుద్ర పాదాల ముక్కోటి సందర్భంగా తెల్లవారుజామున 1.30 గంటలకు అగస్త్య మహామునికి మొదటగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల నడుమ, మంగళవాయిద్యాల నినాదాలతో శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఉత్సవాలు మరియు పూజా విధానాలు.ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు ఆలయం భక్తులకు దర్శనార్థం తెరిచి ఉంటుంది.ు మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి, అమావాస్య రోజుల్లో ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.ు కార్తీకమాసంలో సోమ, శని, ఆదివారాల్లో రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంకుమ పూజలు వైభవంగా నిర్వహిస్తారు.ు మహాశివరాత్రి, వైకుంఠ ఏకాదశి, వినాయక చవితి, సుబ్రహ్మణ్య షష్ఠి, రామనవమి, నవరాత్రులు, కృష్ణాష్టమి వంటి పర్వదినాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. ముక్కోటి ప్రాముఖ్యం:కలియుగ వైకుంఠమైన తిరుమలకు సమీపంలో ఉండి, అగస్త్య మహాముని ఆశీర్వాదం, శ్రీ వేంకటేశ్వరుని పాదముద్రలు ఉన్న ఈ హరిహర క్షేత్రం ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాముఖ్యత కలిగినది.ు భక్తుల కోరికలను తీర్చే, శాంతి ప్రసాదించే ముక్కోటి క్షేత్రం యావత్ ఆంధ్రప్రదేశ్ భక్తుల హృదయాలలో విశిష్ట స్థానాన్ని సంపాదించింది. ఈ ముక్కోటి ఉత్సవాలకు భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శివాశీస్సులు పొందారు.